# రైతు భద్రతకు పంట బీమానే భరోసా
# ఫసల్ బీమా యోజన నమోదచేసుకోండి

**కురుబ కురుమ కార్పొరేషన్**

**చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప**



**ఆదోని,జూలై13.అక్షర టైమ్స్:-** "భారతదేశానికి రైతే రాజు.. దేశానికి రైతే వెన్నెముక..జై జవాన్ -జై కిసాన్" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాను దేవేంద్రప్ప తెలిపారు. రైతు పంట పండిస్తేనే దేశం ప్రజలందరూ కడుపునిండా భోజనం చేస్తారని, రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణం మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు కారణంగా రైతులు పంట నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నావని తెలిపారు. రైతులకు అండగా నిలవాలని ఉద్దేశంతో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే కేంద్ర ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఏడాది వాతావరణ పరిస్థితులు అనిశ్చితంగా ఉన్నందున ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోద చేసుకుని, ప్రధానమంత్రి పసల బీమా యోజన లో పంటను నమోద చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పంట నష్టం సంభవించినప్పుడు బీమా ద్వారా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థిక సాయం అంది అవకాశం ఉంటుందని తెలియజేశారు. ప్రతి గ్రామంలోని గ్రామ సచివాలయం, మీసేవ కేంద్రం లేదా పంట రుణం తీసుకున్న బ్యాంకులో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంట నమోదు చేసుకోవాలని రైతులకు మానవిదేవేంద్రప్ప పిలుపునిచ్చారు. ప్రతి రైతుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంటను భద్రపరుచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# పర్మిషన్ లేకుండా ఇసుక, గ్రావెల్,మట్టి
# అక్రమ రవాణా చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు

కోడూరు రూరల్ సర్కిల్ సీఐ డి.శ్రీనివాసులు







**పుల్లంపేట,జులై13.అక్షర టైమ్స్:-** పుల్లంపేటలోని కోడూరు రూరల్ సర్కిల్ కార్యాలయంలో కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. శ్రీనివాసులు సర్కిల్ పరిధిలోని పుల్లంపేట, చిట్వేలు, ఓబులవారిపల్లి, పెనగలూరు మండలాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు, జేసీబీ యజమానులు మరియు డ్రైవర్లతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీ డి. శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక, గ్రావెల్, మట్టి ని తవ్వడం, తరలించడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుక, గ్రావెల్ లేదా మట్టిని తరలిస్తూ పట్టుబడిన వారి మీద చట్టపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేసి సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చెరువులు, కుంటలు లేదా ఇతర ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తీసుకెళ్లాలనుకుంటే తప్పనిసరిగా సంబంధిత ఇరిగేషన్ శాఖ లేదా సంబంధిత ప్రభుత్వ శాఖల నుండి ముందస్తు అనుమతి పొందాలని సూచించారు. అలాగే ఇసుక, గ్రావెల్ లేదా మట్టి రవాణా చేపట్టే వారు మైన్స్ అండ్ జియాలజీ శాఖ లేదా సంబంధిత శాఖల ద్వారా జారీ చేసిన చెల్లుబాటు అయ్యే అనుమతులు, రవాణా పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.అనుమతులు లేకుండా వాహనాలను వినియోగించడం వల్ల యజమానులు, డ్రైవర్లు అనవసరంగా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ట్రాక్టర్ యజమానులు తమ వాహనాలను అక్రమ రవాణాకు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని, డ్రైవర్లు కూడా సంబంధిత పత్రాలు పరిశీలించిన తర్వాత మాత్రమే రవాణా చేపట్టాలని సూచించారు.ప్రజల సహకారంతో అక్రమ మైనింగ్ మరియు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. సర్కిల్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిరంతరం నిర్వహించబడతాయని, రాత్రి మరియు పగలు వేళల్లో కూడా వాహనాల తనిఖీలు కొనసాగుతాయని చెప్పారు.అక్రమ ఇసుక, గ్రావెల్ లేదా మట్టి తవ్వకం, రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కోడూరు రూరల్ సర్కిల్ పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, ట్రాక్టర్ యజమానులు, జేసీబీ యజమానులు మరియు డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థి సమస్యల
# పరిష్కారమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం: శ్రీనివాసులు



**ఆదోని,జూలై13.అక్షర టైమ్స్:-**విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు.ఆదోనిలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ పట్టణ జనరల్ బాడీ సమావేశంలో నూతన పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలపితం చేయడశీ, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ ఎఫ్ ఐ ఎల్లప్పుడు ముందుంటుందని వారు తెలిపారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 17 మంది సభ్యులతో నూతన పట్టణ కమిటీని ఎన్నుకోగా, పట్టణ అధ్యక్షుడిగా సంజీవయ్ కుమార్, కార్యదర్శిగా శశిధర్, ఉపాధ్యక్షులు లోకేష్, ఉమాకాంత్, రవి సహాయ కార్యదర్శిగా పవన్, జగదీష్, జగన్ ఎన్నికయ్యారు. మిగతా సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా కమిటీల పిలుపుమేరకు ఆదోనిలో డిగ్రీ కళాశాల భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు, అలాగే మెడికల్ కళాశాల పనులు ప్రారంభమయ్యే వరకు రాజులేని పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్థానిక విద్యారంగ సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు శివ , నరసింహ , సంజయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# సూర్యనారాయణ రెడ్డి కి
# శుభాకాంక్షలు తెలియజేసిన కొంకుల రవి



**బద్వేల్,జులై13.అక్షర టైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గం టిడిపి నూతన ఇన్చార్జిగా సూర్య నారాయణ రెడ్డి నియమితులై బద్వేల్ లో అడుగుపెట్టిన సందర్భంగా తెలుగుదేశం యువ నాయకులు కొంకుల రవి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెద్ద తుంబళం గ్రామపంచాయతీ
# కార్యదర్శి గా పదవి బాధ్యతలు చేపట్టిన: ఎం బాబు

**ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు**

**నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎం.బాబు**



**ఆదోని,జూలై13.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా ఎం బాబు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం బాబు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్మమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేర చేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని నూతన కార్యదర్శి ఎం బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తా

**బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ యం. సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేల్,జులై13.అక్షర టైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శాయశక్తుల కృషి చేస్తానని బద్వేల్ టీడీపీ నూతన ఇంచార్జ్,డిసిసిబి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బద్వేల్ పట్టణంలోని ఎన్జీవో కాలనీ నందు సోమవారం సాయంత్రం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క నాయకున్ని,కార్యకర్తలను, ప్రజలను కలుపుకొని సమన్వయంతో ముందుకు వెళతానన్నారు. నాపై నమ్మకం ఉంచి బద్వేల్ టిడిపి ఇన్చార్జిగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావులకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జై మనోజ్ రెడ్డి సేవాసమితి
# ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**విద్యార్థులకు అండగా నిలిచిన జై మనోజ్ రెడ్డి సేవా సమితి సభ్యులు : కె.పి గిడ్డయ్య**



**ఆదోని,జూలై13.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పాండవగలు ప్రాథమిక పాఠశాలలో సోమవారం జై మనోజ్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తనయుడు జైమనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవ సమితి విద్యా సామాజిక సేవ, ప్రజా సంక్షేమకార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలను అందుకుంటోశీది. ఈ సందర్భంగా వైసీపీ మండల ఉపాధ్యక్షులు కేపీ గిడ్డయ్య మాట్లాడుతూ, "విద్యార్థులకు అందించే ప్రతి చిన్న సహాయం వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుంది. పేద విద్యార్థుల చదువుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి. జై మనోజ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని ప్రాంతాలలో కొనసాగి విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందించాలన కోరుకుంటున్నాము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివంగుల విభాగం మండల అధ్యక్షుడు హనుమంత రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ తాయన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామారావు, వీరారెడ్డి విగ్రహాలకు
# నివాళులర్పించిన సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్,జులై13.అక్షర టైమ్స్:-** బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి సోమవారం సాయంత్రం ఎన్జీవో కాలనీలో ఆయన నివాసం నుంచి ర్యాలీ తో వెళ్లి నెల్లూరు రోడ్డులోని నందమూరి తారకరామారావు, నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న వీరారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకొని ముందుకు వెళతానన్నారు.

# నంద్యాల సబ్ రిజిస్ట్రార్‌గా అజిమియా



నంద్యాల,జూలై13.అక్షర టైమ్స్:- నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం-1 (ఎస్ఆర్వో-1) నూతన సబ్ రిజిస్ట్రార్‌గా అజిమియా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డోన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి బదిలీపై నంద్యాలకు నియమితులైన ఆయన, కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టి సిబ్బందితో సమావేశమయ్యారు. అజిమియా గతంలో కల్లూరు, కోవెలకుంట్ల, అనంతరం డోన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి విశేష పరిపాలనా అనుభవాన్ని సంపాదించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా రిజిస్ట్రేషన్ సేవలు అందించడం, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కార్యాలయ పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించడం తన ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు . ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన సబ్ రిజిస్ట్రార్ అజిమియాకు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**వ్యాట్ తగ్గించి అదనపు వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్ ఉపసంహరించుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా" తులసి రెడ్డి**



**వేంపల్లె,జూలై13.అక్షర టైమ్స్:-** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించి అదనపు వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను ఉపసంహరించుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కోరారు. సోమవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకపోవడం ప్రజలపై అదనపు భారం మోపుతోందన్నారు. ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించి, అదనపు వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను ఉపసంహరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన ధరలను కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో సమానంగా తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు చేరిన రూ.1 భోజనం






**నంద్యాల,జూలై13.అక్షర టైమ్స్:-** ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడు గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నంద్యాల, గోస్పాడు మండలాల ప్రజలకు సేవలందించేందుకు మరో మొబైల్ క్యాంటీన్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా కేవలం రూ.1కే చపాతీ, కర్రీ, పప్పుతో కూడిన నాణ్యమైన భోజనం అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కత్తి శంకర్ మాట్లాడుతూ, ఆకలితో ఉన్న వారికి తక్కువ ధరకే భోజనం అందించడం గొప్ప సామాజిక సేవ అని అన్నారు. గోళ్ళ రాజేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. శ్రీ భగవత్ సేవా సమాజ్ పాలక మండలి సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, గోళ్ళ రాజేష్ పేదలు, నిరుద్యోగులు, అవసరమైన వారికి వివిధ రూపాల్లో అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమాల సమన్వయకర్త నూర్ భాషా మాట్లాడుతూ, ఇప్పటికే నంద్యాల పట్టణంలో విజయవంతంగా కొనసాగుతున్న రూ.1 భోజన సేవను ఇప్పుడు నంద్యాల, గోస్పాడు మండలాల గ్రామాలకు కూడా విస్తరించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. మార్క్, ఏలియా, ఓబులేసు, రవికుమార్, రమేష్, రాజు, కరిముల్లా, కిరణ్, అబ్బాలం, సంజీవరాయుడు, విజయ్‌కుమార్, మహబూబ్, రామమోహన్, చాంద్‌బాషా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గండి శ్రావణమాస ఉత్సవాలకు టీటీడీ
# నిధులతో తాత్కాలిక డార్మిటరీలు ఏర్పాటు చేయాలి

**టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేత**



**చక్రాయపేట,జూలై13.అక్షర టైమ్స్:-** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో ఆగస్టు 13 నుంచి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించనున్న శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా టీటీడీ నిధులతో భక్తులకు అవసరమైన వసతులు కల్పించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు సోమవారం గండి క్షేత్రం ఆలయ పాలకమండలి కమిటీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, పాలక మండలి సభ్యుడు కొరకూటి రామచంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి స్వామిలతో కలిసి తిరుపతిలో టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, శ్రావణమాస ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వారికి తగిన వసతులు కల్పించడం అవసరమని పేర్కొన్నారు. టీటీడీ నిధులతో తాత్కాలిక డార్మిటరీలు ఏర్పాటు చేయడంతో పాటు, 80 మంది సులభ్ సిబ్బందితో షిఫ్ట్ విధానంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడం, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని టీటీడీ బోర్డు సభ్యుడిని కోరినట్లు తెలిపారు. ఈ అంశంపై టీటీడీ ఈవోతో మాట్లాడి శ్రావణమాస ఉత్సవాల్లో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయించేందుకు కృషి చేస్తానని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు హరిప్రసాద్ తెలిపారు.

## నంద్యాలలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్






**నంద్యాల,జూలై13.అక్షర టైమ్స్:-** నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో ఈరోజు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షల మహా శిబిరం ఘనంగా ప్రారంభమైంది. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సుమారు రూ. 15,000 విలువైన క్యాన్సర్ పరీక్షలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు .ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను జయిద్దాం అనే నినాదంతో, క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారని తెలిపారు.30 ఏళ్లు పైబడిన మహిళలు, అలవాట్లు ఉన్నవారు, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు , అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారు ఈ సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వాహన సదుపాయాన్ని వినియోగించుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభతరమవుతుందని, నయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, సెంట్రల్ ఫుడ్ కమిషన్ నెంబర్ విశ్వనాథ్ రెడ్డి , సీమ కృష్ణ , రమణారెడ్డి, వసుంధర దేవి, పలువురు ప్రజా ప్రతినిధులు, వైద్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పనీర్ వర్సెస్ గుడ్లు.. బ్రేక్ ఫాస్ట్‌లో ఏది బెస్ట్..? అసలు విషయం తెలిస్తే అవాక్కే..




బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు, పనీర్.. ఈ రెండింటిలో ఏది బెస్ట్ అనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. రెండూ ప్రోటీన్ నిండిన ఆహారాలే. అయితే బరువు తగ్గడానికి, కండరాల పెరుగుదలకు, రోజంతా శక్తి కోసం ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలి..? గుడ్లను ఎందుకు పూర్తి ప్రోటీన్ అంటారు? పనీర్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎలా మేలు చేస్తుంది..? మీరు హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ చేయాలనుకుంటే చాలా ఆప్షన్స్ ఉన్నాయి. కానీ తక్షణ శక్తితో పాటు పోషకాలు, ముఖ్యంగా ఎక్కువ ప్రోటీన్ కావాలంటే గుడ్లు, పనీర్ మంచి ఎంపికలు. ప్రోటీన్ అధికంగా ఉండే ఈ రెండు ఆహారాలు పోషకమైనవిగా ఉండటంతో పాటు కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇవి బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి.. కాబట్టి చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడతారు. కాబట్టి ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మరింత మంచిదో ఇప్పుడు చూద్దాం.

**ఉడికించిన గుడ్లు: ఎందుకంత స్పెషల్?**

గుడ్లను పూర్తి ప్రోటీన్ ఆహారం అంటారు. అంటే ఇందులో మన కండరాలు పెరగడానికి కావాల్సిన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఉదయం కనీసం రెండు గుడ్లు తింటే మీ మెదడు చురుకుగా పనిచేస్తుంది. జీవక్రియ, శక్తి స్థాయిలు మెరుగవుతాయి. గుడ్లలోని కొవ్వులు కంటికి కూడా చాలా మంచివి. ఒక పెద్ద గుడ్డులో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ దొరుకుతుంది. ప్రత్యేకంగా గుడ్డులోని తెల్లసొన తక్కువ కేలరీలతో స్వచ్ఛమైన ప్రోటీన్‌ను అందిస్తుంది. గుడ్లను ఉడికించి, ఆమ్లెట్‌గా లేదా అల్పాహారంగా చాలా విధాలుగా తినవచ్చు.

**పనీర్ ఎందుకు బెటర్..?**

పనీర్ అనేది అత్యుత్తమ నాణ్యత గల ప్రోటీన్ యొక్క పవర్‌హౌస్. కండరాల పెరుగుదలకు, రోజంతా స్థిరమైన శక్తికి ఇది చాలా అవసరం. పనీర్ నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందుకే తిన్న తర్వాత చాలాసేపు ఆకలి వేయదు. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది పాలతో తయారు చేస్తారు కాబట్టి పనీర్‌లో కాల్షియం, పాస్పరస్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఎముకలు, దంతాలను గట్టిగా ఉంచుతాయి. పనీర్ ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా స్థిరమైన శక్తిని ఇస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారు ఉదయం తినడానికి ఇది సరైన ఆహారం.

**ఏది బెస్ట్..?**


గుడ్లు పనీర్ రెండూ దాదాపు ఒకే రకమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. కాబట్టి ఒకదాని కంటే మరొకటి గొప్పదని చెప్పలేం. ఆరోగ్య నిపుణుల సలహా ఏంటంటే.. మీ ఆహారంలో అభిరుచి, పోషకాల వైవిధ్యాన్ని కొనసాగించడానికి.. ఒక రోజు ఉడికించిన గుడ్లు తింటే.. మరుసటి రోజు ఒక కప్పు పనీర్ తినండి. రెండింటి ప్రయోజనాలు పొందండి..

## స్వీట్ పొటాటో తింటే ఆరోగ్యానికి ఇన్ని లాభాలా..! మరీ.. షుగర్ ఉన్నవాళ్లు తినొచ్చా..?




చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి-మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. అయితే, షుగర్ ఉన్నవారు చిలగడ దుంప తింటే ఏమౌతుందో తెలుసా.. ? చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి-మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. చిలగడదుంప రుచిలో రుచికరమైనది మాత్రమే కాదు, పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనిని తిన్న తర్వాత త్వరగా ఆకలిగా అనిపించదు. బరువును నియంత్రణలో ఉంచుతుంది. చిలగడదుంప నుండి గరిష్ట ప్రయోజనం పొందడానికి, దాని సరైన ఉపయోగం తెలుసుకోవడం కూడా ముఖ్యం. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..కొంతమంది చిలగడదుంపలను ఉడకబెట్టడం లేదా కాల్చి తింటారు. ఈ పండును పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ తినవచ్చు. ఈ మృదువైన దుంప తినడానికి సులభం. విటమిన్ ఏ పుష్కలంగా లభించే ఈ చిలగడదుంపల్లో విటమిన్ 6, మెగ్నీషియం, విటమిన్ సీతోపాటు, అధిక ఫైబర్, తక్కువ కొవ్వు , కేలరీలతో నిండి ఉంటుంది.

## వంటగదిలోని నూనె మరకలు, జిడ్డు పాత్రలను ఈ టిప్స్ తో క్షణాల్లో శుభ్రం చేసుకోండి.. అద్దంలా మెరిసిపోతాయి



దీపావళి పండగ వచ్చేస్తోంది. దీపావళికి ఇంటి శుభ్రం చేయాలంటే ఒక పెద్ద యుద్ధమే చేయాలని భావిస్తారు. ముఖ్యంగా వంటగదిని శుభ్రం చేయడానికి చాలా సమయం పడుతుంది. ఎందుకంటే గోడల నుంచి వంట ఇంట్లో ఉండే పాత్రలు కూడా జిడ్డుగా ఉంటాయి. కనుక వీటిని శుభ్రం చేయడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఈ పనిని సులభతరం చేసే కొన్ని పద్ధతుల గురించి తెలుసుకుందాం..

## చదరంగం పోటీల్లో శ్రీ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థుల ఘన విజయం

**రాష్ట్ర స్థాయికి ముగ్గురు ఎంపిక**



**నంద్యాల,జులై13.అక్షర టైమ్స్:-** నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాలలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ వేదికగా నిర్వహించిన "నంద్యాల జిల్లా సీనియర్స్ చెస్ సెలక్షన్స్ ఫర్ స్టేట్ లెవెల్ - 2026" పోటీలలో క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. వివిధ విభాగాల్లో పోటీపడిన ఈ విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించడమే కాకుండా, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు.

**విజేతల వివరాలు అండర్-15 విభాగం**

ఎస్. శిరీష్ కుమార్ (8వ తరగతి - సి.బి.ఎస్.ఈ): ఈ విభాగంలో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి మొదటి స్థానం (ఫస్ట్ ర్యాంక్) కైవసం చేసుకుని, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఎ.జయ్ చౌడేశ్వరి సంతోష్ (9వ తరగతి - స్టేట్ బోర్డ్): గట్టి పోటీనిస్తూ ద్వితీయ స్థానం (సెకండ్ ర్యాంక్) సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు.సి. పవన్ కుమార్ రెడ్డి (9వ తరగతి - స్టేట్ బోర్డ్): అత్యుత్తమ ప్రతిభను కనబరిచి నాల్గవ స్థానం (ఫోర్త్ ర్యాంక్) సాధించి మెడల్ గెలుచుకున్నాడు.

**అండర్-13 విభాగం**

కె. యజ్ఞచరణ్ (9వ తరగతి - స్టేట్ బోర్డ్): ఈ విభాగంలో అద్భుతంగా రాణించి తృతీయ స్థానం (థర్డ్ ర్యాంక్) దక్కించుకుని, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.కె. ఓబ్లేష్ (8వ తరగతి - సి.బి.ఎస్.ఈ): చక్కటి ప్రతిభ కనబరిచి ఐదవ స్థానం (ఫిఫ్త్ ర్యాంక్) సాధించి మెడల్ సొంతం చేసుకున్నాడు.

**చైర్మన్ అభినందనలు:**

విద్యార్థుల ఈ అద్భుత విజయానికి గానూ శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ ఎస్.సుధాకర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన పాఠశాల చెస్ కోచింగ్ స్టాఫ్, నిపుణులు మరియు పీఈటీ బృందాన్ని ఆయన అభినందిస్తూ, రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మన విద్యార్థులు విజయం సాధించి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణ పేరుతో బిజెపి రాజకీయ కుట్ర

**వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్లో చట్టం చేసేంతవరకు నిరంతరం శాంతియుత పోరాటం**

**మోడీ సాబ్,ఎస్సీ వర్గీకరణ వల్ల కేవలం రెండు శాతం ప్రజలకే మేలు**

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్**




**నంద్యాల,జులై13.అక్షర టైమ్స్:-** భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజకీయ కుట్ర చేస్తుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ రత్నాకర్ అన్నారు.సోమవారం నంద్యాల పట్టణంలోని సూరత్ గ్రాండ్ హోటల్ లో మాల మహానాడు జిల్లా స్థాయి నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రత్నాకర్ మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, వర్గీకరణ కు బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు. మన మోడీ సాబ్, నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో 1-2 కి బెనిఫిట్ జరుగుతోంది, ఇది కూడా అధికారిక లెక్క కాదు,ఈ వందలో యిద్దరికిచ్చే ఈ ఫలాలను, సమన్యాయం, సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ సార్ అలాగే ఈ రెండు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, మాల వర్గం పట్ల కుట్ర చేస్తుంటే , ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రభుత్వాలు ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్ల బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు.ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రాల్లో మన కులం తన ఉనికిని కోల్పోఇంది , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా,ఈ కార్యక్రమంలో కొప్పెరా చిన చెన్నయ్య , దాసరి చిన్న లింగామయ్య, శ్రీరాముల చంద్రశేఖర్, గుణ్ణంపాడు శ్రీకాంత్,లక్క కేశవ, శ్రీరాములు సురేష్ గుద్దిటగిరి, కదారి గిరీష్ కుమార్, బేగార్ చిన అంజి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వ తాళం

**6,400/- కోట్ల ఫీజు బకాయిలపై ప్రభుత్వం మౌనం.?**

**జీవో నెం.77తో పీజీ విద్యార్థుల కలలు చిద్రమ్..**

**సంక్షేమ వసతి గృహాల్లో సమస్యల మయం**

**ఖాళీ పోస్టులతో విద్యా వ్యవస్థ కుదేలు**

**హామీలు మరచిన కూటమి ప్రభుత్వం.**

**ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్**




**ఎమ్మిగనూరు,జూలై13.అక్షర టైమ్స్:-** రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ వీరభద్ర గౌడ్‌కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు గఫూర్, సహాయ కార్యదర్శి షాహిద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు సమస్యలు చెలరేగి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,400 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉండటంతో డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక కళాశాలల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితి విద్యార్థుల జీవితాలను సంక్షోభంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, దశాబ్ద కాలంగా కుక్, కమాటి, వార్డెన్ పోస్టులు భర్తీ కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనివల్ల ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో డ్రాప్‌అవుట్స్ పెరుగుతున్నాయని హెచ్చరించారు. అదేవిధంగా జీవో నెం.77 పీజీ విద్యార్థులకు శాపంగా మారిందని పేర్కొంటూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక అనేక పీజీ కళాశాలలు మూతపడుతున్నాయని విమర్శించారు. అలాగే యువగళం పాదయాత్రలో ఈ జీవోను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన విద్యాశాఖ మంత్రి ఇప్పటివరకు స్పందించకపోవడం విద్యార్థుల్ని మోసం చేయడమేనని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మండల కేంద్రంలో జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో మూడు వేలకుపైగా టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్నత విద్య దెబ్బతింటోందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయడం, జీవో నెం.77 రద్దు, వసతి గృహాల సమస్యల పరిష్కారం వంటి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఏఐఎస్ఎఫ్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, వీరేష్, సలాం భాష, సురేష్, మణి తదితరులు పాల్గొన్నారు.

## గడువు (సర్) ప్రజాస్వామ్యానికి పరీక్షా

**ఓటు హక్కుపై 'సర్' రాజకీయాలు.?**

**గడువు ముగింపుపై సందేహాలు.!**


**అవగాహన లోపమా...నిర్లక్ష్యమా.?**

**70% నమోదు వద్దే ముగింపు ప్రక్రియ..**

**ఎన్నికల సమీకరణలపై ప్రభావం.?**


**ప్రజాస్వామ్య పారదర్శకతపై ప్రశ్నలు.?**

**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నేతలు**



**ఎమ్మిగనూరు,జూలై13.అక్షర టైమ్స్:-**రాష్ట్రంలో జరుగుతున్న 'సర్' (ఓటరు నమోదు/సవరణ) ప్రక్రియ గడువు ముగింపుపై తీవ్ర వివాదం చెలరేగుతోంది. ప్రజలకు సరైన అవగాహన కల్పించకుండా ఈ నెల 14తో ప్రక్రియ ముగుస్తుందని ప్రకటించడం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా మారిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నేతలు మండిపడ్డారు. సోమవారం నాడు ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ పార్టీ నాయకులు మండిపడుతూ ముందుగా గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, 'సర్' ప్రక్రియను కనీసం మూడు నెలలు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి జి. రంగన్న, జిల్లా నాయకుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా కేవలం 70 శాతం మాత్రమే ఓటు నమోదు పూర్తయిందని, మిగిలిన 30 శాతం ఓటర్ల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని పేర్కొన్నారు. అలాగే బూత్ లెవల్ అధికారులను మాత్రమే పంపడం వల్ల ప్రజలకు సరైన సమాచారం చేరలేదని, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం ప్రధాన లోపమని వారు విమర్శించారు. గడువు ముగింపు సమయం దగ్గరపడుతున్నప్పటికీ, మిగిలిన ఓట్లు తక్కువ సమయంలో నమోదు కావడం అసాధ్యమని తెలిపారు. ఇక 'సర్' ప్రక్రియ పేరుతో నిజమైన ఓటర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు రాజకీయ రంగును సంతరించుకుంటున్నాయి. చనిపోయిన వారు, విదేశాల్లో ఉన్న వారి పేర్లు తొలగించడం సమంజసమే అయినప్పటికీ, అదే పేరుతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని సిపిఐ నేతలు ఆరోపించారు. గతంలో రేషన్ కార్డు, ఆధార్, పాస్‌పోర్ట్ వంటి పత్రాలు ఓటు నమోదు కోసం సరిపోతుండగా, ఇప్పుడు వాటిని పరిగణలోకి తీసుకోకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా అధికారులు 100 శాతం ఫారాలు పంపిణీ చేశామని చెబుతున్నప్పటికీ, వాటిలో కేవలం 70 శాతం మాత్రమే ఆన్లైన్ నమోదు కావడం గమనార్హం. మిగిలిన ఓట్లు తక్కువ సమయంలో నమోదు కాకపోతే, వేలాది ఓట్లు జాబితా నుండి తొలగిపోయే ప్రమాదం ఉందని సిపిఐ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకుని 'సర్' ప్రక్రియ గడువును పొడిగించడంతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, ఏఐటీయూసీ నాయకులు వీరేష్, తిమ్మగురుడు, సిపిఐ నాయకులు దాదావలి, విజయేంద్ర, మల్లికార్జున గౌడ్, కాజా, ఇస్మాయిల్, నరసింహులు, నాగరాజు, నరసప్ప, గోపాల్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పండగవేళ అందంగా కనిపించాలంటే.. టమాటాతో ఇలా స్క్రబ్ చేసి చూడండి..మెరిసిపోతారంతే..!



టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా.. కేవలం కూరగాయ మాత్రమే కాదు..ఆరోగ్యంతో పాటు అందాన్ని కూడా రెట్టింపు చేసే అద్భుత ఔషధం. చర్మ సౌందర్యాన్ని పెంచడంలో టమాటా దివ్యౌషధంగా పనిచేస్తుంది. టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా, అరటిపండుతో స్క్రబ్ చేసుకోవచ్చు. టమాటా, అరటిపండు రెండిటినీ గుజ్జులా మిక్స్ చేసి ముఖాన్ని బాగా స్క్రబ్ చేసుకోవాలి. దీనితో చర్మం మృదువుగా మారుతుంది. అరటిపండులో ఉన్న పొటాషియం, విటమిన్స్ చర్మానికి బాగా అందుతాయి. మరో విధానంలో టమాటా, తేనె కలిపి ముఖాన్ని స్క్రబ్ చేసుకోవచ్చు. ఇందులో కాస్త కోకో పౌడర్ కూడా కలపాలి. దీంతో మన చర్మంపై ఉంటే డెడ్ స్కిన్ సేల్స్ కూడా తొలగిపోయి ముఖానికి పునరుజ్జీవనం అందిస్తుంది. తేనే ముఖానికి నేచురల్‌గా గ్లాసీ స్కిన్ అందిస్తుంది. ఎమూత్రపిండాల్లో రాళ్లను కరిగించే శక్తివంతమైన పండు.. 60ఏళ్లు దాటినా ఇక టమాటాతో అద్భుతమైన ఫేస్‌ప్యాక్ కూడా తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం 1 టమోటా, 1 టీస్పూన్ తేనె, 1 చిటికెడు పసుపు, 1 టీస్పూన్ నిమ్మరసం తీసుకోవాలి. ఇందుకోసం ముందుగా తాజా టమోటాను బాగా కడిగి తొక్క తీసేసుకోవాలి. . ఇప్పుడు దాన్ని గుజ్జును వేరు చేసి మెత్తగా పేస్ట్‌లాగా చేసుకుని అందులో ఒక టీస్పూన్ తేనె, చిటికెడు పసుపు కలుపుకోవాలి. తేనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది, పసుపు సహజ యాంటీ బాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇక ఒకవేళ మీ చర్మం జిడ్డుగా ఉంటే నిమ్మరసం కూడా కలుపుకోండి. ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని నుదిటిపై, బుగ్గలపై బాగా అప్లై చేయండి. కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త తీసుకోండి. ఇలా 20 నుంచి 30 నిమిషాలు ఉంచిన తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మానికి గులాబీ రంగు వస్తుంది.